# సమాధానాన్ని పునరుద్ధరించడంలోని కష్టం

## (2 సమూ. 20)

అబ్షాలోము తిరుగుబాటు, కాలక్రమంలో అతనికి మరణము సంభవించిన పిమ్మట దావీదు యెరూషలేమునకు తిరిగి వచ్చుటకు సిద్ధపడినప్పుడు, దేశంలో శాంతిని పునరుద్ధరింపగోరాడు. దురదృష్టవశాత్తు, తన్ను యెరూషలేమునకు తిరిగి తెచ్చుటలో అతడు యూదా గోత్రం సహాయము కోరగా, పాత గాయాలు తెరచుకున్నాయి. తమ్మును తేలికగా చూచినట్టు పదిగోత్రాలు భావించాయి. కొద్ది కాలంలోనే యూదా నాయకులు ఇశ్రాయేలు నాయకులు యుద్ధానికి దిగారు.

శాంతిని పునరుద్ధరించడం ఎంత కష్టతరమయ్యిందో 2 సమూ. 20వ అధ్యాయంలోని కథ యిలా ఉదహరిస్తుంది.

### కొందరికి సమాధానం అక్కరలేదు

పరిస్థితిని అనుకూలంగా తీసికొని బెన్యామీను గోత్రికుడగు "షెబయను పనికిమాలిన వాడొకడు" (20:1ఎ), ("తంటాలుపెట్టే వాడొకడు" NIV), అబ్షాలోము పుస్తకంలోనుండి ఒక పేజీని కాపీ చేసి తిరుగుబాటును నడిపించ తీర్మానించుకున్నాడు. "వాడు – దావీదునందు మనకు భాగము లేదు, యెష్షయి కుమారునియందు మనకు స్వాస్థ్యము ఎంత మాత్రమును లేదు; ఇశ్రాయేలువారలారా, మీరందరు మీ మీ గుడారములకు పొందని బాకా ఊది" ప్రకటించాడు (20:1బి). సొలోమోను మృతినొందిన పిమ్మట రాజ్యం విభజింపబడినప్పుడు ఈలాటి (సెంటిమెంట్) తత్వమే వర్తించింది (1 రాజులు 12:16)!

### కొందరు గతాన్ని మరువలేక యున్నారు

ఎవరితో అబ్షాలోము లైంగిక సంబంధం పెట్టుకున్నాడో, దావీదు యొక్క ఆ పది మంది ఉప పత్నులపట్ల అతని వైఖరిని 3వ వచనం తెలుపుతుంది. మనకైతే, దావీదు యొక్క ట్రీట్‌మెంట్ అన్యాయంగా తోస్తుంది – అది అలా కావచ్చు – అయితే ఆ దినాల్లో ఆ విషయం ఎలా చూడబడిందో మనకు తెలియదు. ఉప పత్నులు "అపవిత్రులుగా" ఎంచబడ్డారేమో. ఏదియేమైనా, అక్కడ జరిగినదంతా విషాదకరంగా ఉంది, ఇతరుల పాపాన్ని బట్టి అమాయకులు ఎలా బలియౌతారో అనేదానికి అది నిదర్శనంగా నిలిచింది.

**కొందరైతే సమాధానం కంటె తమ్మునుగూర్చియే ఎక్కువ అక్కరగలవారైయున్నారు**

దక్షణపు గోత్రాలవారు షెబను వెంబడించుతున్న విషయం దావీదు చెవికి వచ్చింది. మూడు దినాల్లో యూదావారి సైన్యాన్ని సమకూర్చుమని దావీదు తన క్రొత్త సైన్యాధిపతియైన అమాశాకు ఆజ్ఞాపిస్తాడు. అమాశా నియమింపబడిన ఆ సమయంలోగా పనిని జరిగింపలేకపోయాడు (కొద్దివారాల ముందుగా దావీదును ఎదిరించే సైన్యాన్ని అతడు నడిపించినవాడై ఉన్నందున సైనికులు అతని వెంబడించడానికి వెనుకంజ వేసినట్టున్నారు). నియమింపబడిన కాలంలో అమాశా తిరిగి రాకుండినందున, దావీదు జంకుతున్నాడు. సద్భావనకు గురుతుగా అతడు అమాశాను నియమించాడు; అయితే అమాశా మరల తనకు విరోధంగా తిరిగినట్టు దావీదు భయపడుతున్నాడు. అమాశా ఎక్కడ ఉన్నది తెలిసికొనడానికి తన వ్యక్తిగతమైన సైనికులను (యోవాబుకు రక్త తృష్ణ కలిగియున్న సహోదరుడగు) అబీషైతో పంపాడు. తన పదవినుండి క్రిందికి దింపబడిన యోవాబు యింకను సైనికుల మధ్యనే ఉన్నాడు.

అమాశాను, సైన్యాన్ని కలిసికొనడానికి దావీదు మనుష్యులు కేవలం కొద్ది మైళ్లు ఉత్తర దిశగా పయనించారు. "–నా సహోదరా, నీవు క్షేమముగా ఉన్నావా?" అంటూ యోవాబు అతని బంధువైన అమాశాకు స్వాగతం పలికాడు (20:9). అలా యోవాబు ముందుకు వచ్చినప్పుడు, అతని ఒరలోనుండి అతని ఖడ్గము నేలమీదపడింది. అమాశాకు అతడు చేరువకు వచ్చినప్పుడు యోవాబుచేత ఖడ్గముంది. ఆ సంఘటన ఆకస్మిక సంభవంగా కన్పించినందున, అమాశా దానిని అనుమానించకపోయాడు. అతని మెడమీద పడి ముద్దు పెట్టుకోవాలన్నట్టు కుడిచేత అతని గడ్డము పట్టుకొని, యోవాబు అతన్ని ముందుకు లాగుకొని, తన చేతనున్న కత్తితో అమాశా కడుపులో పొడిచాడు. వెంటనే అతని పేగులు నేలకు జారిపడి చచ్చాడు. "అమాశా రక్తములో పొర్లుచు మార్గమున పడియుండగా ..." (20:12).

యోవాబు తిరిగి తన స్థానానికి వచ్చాడు. అక్కడ చుట్టునున్న వారిని కలయజూచి, రక్త సిక్తమై ఉన్న తన ఖడ్గాన్ని పైకిలేపి, "నడిపించే నా హక్కును ఎవడైనా సవాలు చేయగలడా?" అని అతడన్నట్టు నేను ఊహించగలను. "యోవాబు బంటులలో ఒకడు అతని దగ్గర నిలిచి – "యోవాబును ఇష్టులైన దావీదు పక్షముననున్నవారందరు యోవాబును వెంబడించుడని ప్రకటన చేసెను" (20:11). యోవాబు, అబీషైలను వెంటాడిన సైన్యం, షేబను కనుగొన ఉత్తరానికి బయలుదేరింది. అమాశా మరణం కలిగించిన అధిక వేదనవలన సైన్య గమనం తగ్గింది. యోవాబు మనుష్యులలో ఒకడు అమాశా మృత దేహాన్ని త్రోవనుండి ప్రక్కకు లాగి దాన్ని బట్టతో కప్పారు.[1]

**కొద్ది మంది సమాధానం కావాలంటున్నారు – అయితే వారు బహు కొద్ది మంది**

షేబ కొరకును వానితోనున్న తిరుగుబాటుదారుల కొరకును వెదకుతూ, సైన్యం ఉత్తరానికి కదిలింది. చిట్ట చివరికి పాలస్తీనా ఉత్తర కొనవద్ద వీరు వారిని పసికట్టారు. షేబ దానుకు ఉత్తర దిశగానున్న ఆబేలు బేత్మయకా అనే ప్రాకారముగల పట్టణంలో సైనికుల మధ్య అతడున్నాడు. యోవాబును అతని మనుష్యులును ఆ పట్టణాన్ని

ముట్టడివేసి, ప్రాకారం ఎదుట బురుజు కట్టారు. లోపల గోడలను కూల్చ చూస్తున్నారు.

లోపల గోడపై పడగొట్టే సామాగ్రి ప్రయోగింపబడుతూ ఉండగా, ఒక స్త్రీ ఆ గోడపై నిలిచి యోవాబుతో మాట్లాడింది. ఆమె ఆ పట్టణానికి విన్నపం చేసికొంది. ఆ పుర నివాసుల యొక్క జ్ఞానాన్ని బట్టి తన చుట్టుపట్ల ఉన్న పట్టణాలకు తల్లి పట్టణంగా అది ఉన్నట్టు ఆమె యోవాబుకు విన్నవించుకొంది. పట్టణాన్ని నాశనం చేసే కోర్కె తనకు లేదని కేవలం షేబ మాత్రమే తనకు కావాలని యోవాబు చెప్పాడు. ఎక్కువ సమయం గడవక ముందే ఆ పట్టణపు జనులు రక్తసిక్తమైన షేబ తలను గోడపైనుండి క్రిందికి పడవేశారు.

అప్పుడు ఆ పట్టణం మీద విరోధం లేదని సూచించడానికి యోవాబు బాకా ఊదించాడు. అందరు ఎవరి యింటికి వారు వెళ్లిపోయారు. తామారు యొక్క మానభంగంతో ఆరంభమైన సంఘటనలు ఎట్టకేలకు ముగిసాయి. దావీదు తన ప్రభుత్వాన్ని లేక పరిపాలనను తిరిగి పొందుపరచుకున్నాడు (20:23–26). మరల శాంతి తిరిగి రాజ్యం చేసినట్టు కన్పించింది.

**సమాధానం సున్నితమైనది**

అది దావీదు సంకటములన్నీ తీరిపోవడమో లేక ఇశ్రాయేలీయుల బాధలు అంతరించడమో కాదు. తన సొంత యింటివారినుండి దావీదుకు క్రొత్త సమస్యలు బయలుదేరాయి. యోవాబు తిరిగి సైన్యాధిపతిగా తన స్థానానికి వచ్చాడు (20:23). కట్టడి నిర్మాణ కార్యక్రమంలో బలవంతపు వెట్టి పనులను ప్రవేశపెట్టాడు. "అదోరాము" అనే పేరుతో జరిగినది ఇశ్రాయేలీయులు వారి విభజనకు ప్రధాన కారణమయ్యింది. 2 సమూ. 20:24ను 1 రాజులు 12:18తో పోల్చి చూడు). ఉత్తర దక్షిణ ప్రాంతాల మధ్య అసమ్మతి పొగ రేగినట్టే కొనసాగి, సొలొమోను మరణానంతరం పెద్ద మంటగా రగులుకొనడానికి సిద్ధంగా ఉంది.

శాంతిని నెలకొల్పడం కష్టతరమైయుండగా, దేవుడు సమాధానాన్ని కోరినందువల్ల యున్నందున దానిని మనం మరోసారి ప్రయత్నించ బద్ధులమైయున్నాం. "సమాధానపరచు వారు ధన్యులు; వారు దేవుని కుమారులనబడుదురు" అని మనం చదువుతాం (మత్తయి 5:9ని గలతీ. 5:22; యాకోబు 3:17లతో పోల్చి చూడు).

---

సూచనలు

[1]ఈ హత్యాచారాన్ని బట్టి దావీదు వెంటనే యోవాబును శిక్షింపలేదు గాని, దానిని అతడు మరచిపోలేదు (1 రాజులు 2:5, 6).